www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 24-5- 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## కీచక కిషన్ సస్పెన్షన్

- విధుల్లో నుంచి తొలగించిన జిహెచ్ఎంసి
- నివేదిక అందించాలని ఆదేశించిన మేయర్



**హైదరాబాద్ :** గాజులరామారంలో ఫీల్డ్ ఆఫీసర్ కిషన్ లీలలు వెలుగులోకి వరావడంతో మేయర్ గద్వాల విజయ లక్ష్మి సీరియస్ అయ్యారు. తక్షణ చర్యలకు ఆదేశించారు. కిషన్‌ను సస్పెండ్ చేయడంతో పాటు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓ మహిళా పారిశుద్ధ్య సిబ్బందిని లైంగికంగా వేధించిన ఘటన తీవ్ర కలకలం రేపింది.

### చిన్నిచిన్న పొరపాట్లను

# పెద్దవిగా చూడరాదు

- రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు
- 7,172 సెంటర్లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే పెద్ద సంఖ్యలో కొనుగోళు జరిగినప్పుడు చిన్న చిన్న లోపాలు జరగడం సహజమని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై చౌహాన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావొస్తోందన్నారు. ధాన్యం కొన్న తర్వాత రైతులకు డబ్బులు పడ్డాయా లేదా అనేది ప్రతీ సెంటర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. 7,172 సెంటర్‌లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. తెలంగాణ బియ్యానికి మంచి బ్రాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం తరుగు అనేది అవాస్తవం.. కొనుగోలు కేంద్రాల వద్ద ➤ మిగతా 2వ పేజిలో..

### శ్రీధర్ రెడ్డి ముమ్మాటికీ

# రాజకీయ హత్యే

### మండిపడ్డ మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



➤ మిగతా 2వ పేజిలో..

### అన్ని ఆధారాలు ఉన్నాయి..

# నీ చిట్టా మొత్తం విప్పుతా

### ఉత్తమ్‌పై మరోసారి ఏలేటి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా యూ ట్యాక్స్ నడుస్తోందని ఇటీవల ఆరోపించిన ఆయన.. దీనిపై ఉత్తమ్ స్పందన కోసం నిన్న పొద్దుపోయే దాకా చూశానని చెప్పారు. తాను చెప్పినవన్నీ వాస్తవాలు కాబట్టే ఉత్తమ్ కుమార్ రెడ్డి మొహం చాటేశారని విమర్శించారు. ఏం చేయాలో తెలియక.. తనపై పోలీసు కేసు పెట్టించారని అన్నారు. ఉత్తమ్‌కు చేతనైతే దీనిపై బహిరంగ చర్చకు రావాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో కమిటీ వేసినా సరే సాక్ష్యాధారాలతో నిరూపించడానికి రెడీగా ఉన్నానని తెలిపారు. పోలీసు కేసుల వల్ల ఏ సమస్య పరిష్కారం కాదని అన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఈ ఏడాది 25వ తేదీన ఇచ్చిన జీవోలో టెండర్ ప్రాసెసింగ్ చేయాలని చెప్పారని.. అదే రోజు గ్లోబల్ టెండర్ పిలిచారని పేర్కొన్నారు. గ్లోబల్ టెండర్ కోసం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చారని.. అదేరోజు కొంతమంది మిల్లర్లను పిలిచి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఏం చేశారో ఆధారాలతో సహా బయటపెట్టమంటారా? అని ప్రశ్నించారు. క్వింటాలుకు రూ.216 ఇవ్వాలని రైస్ మిల్లర్లను డిమాండ్ చేసింది నిజం కాదా? అని నిలదీశారు. మీరు చేసిన వసూళ్ల అరాచకాన్ని బయటపెట్టమంటారా? అని మండిపడ్డారు. క్వింటాల్‌కు రూ.216 కోట్ల చొప్పున 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి గానూ రూ.800 కోట్ల మేర వసూలు చేశారో? లేదో? బయటపెట్టాలని నిలదీశారు. రెండు నెలలు అయినా ధాన్యాన్ని ఎందుకు లిఫ్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ధాన్యాన్ని లిఫ్ట్ చేయకపోతే టెండర్లు తీసుకున్న కంపెనీలు ఏం చేస్తున్నాయని అడిగారు. లక్ష మెట్రిక్ టన్నులకు పైగా బియ్యాన్ని క్వింటాల్‌కు రూ.2259 చొప్పున అమ్మి.. 2.20 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని క్వింటాల్‌కు రూ.5700 చొప్పున కొనడం వెనుక ఉన్న మతలబు ఏంటో చెప్పాలన్నారు. వీటిపై పూర్తి సమాచారం తన దగ్గర ఉందని.. ఒక్కొక్క చిట్టా విప్పుతానని తెలిపారు. పోలీసు కేసులకు, లీగల్ యాక్షన్లకు తాను భయపడేది లేదన్నారు. కాలేజీలను, కోట్ల ఆస్తులను పక్కనబెట్టి రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని అని స్పష్టం చేశారు.

### ఉత్తమ్‌పై ఆరోపణలు

# సత్యదూరం

- వైట్‌పేపర్ లాంటి వ్యక్తిపై ఇంక్ చల్లడం సరికాదు
- బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విమర్శలు



**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రులు అంతా కలసి కట్టుగా ఉన్నారని, నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తమ కెప్టెన్ సీఎం రేవంత్ రెడ్డి, రేవంత్ నేతృత్వంలో టీమ్ ప్రజల కోసం పనిచేస్తోందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఐదేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, అందులో సందేహాలకు తావులేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని తేల్చి చెప్పారు. కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ లేకున్నా.. ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ తెల్లని కాగితం వంటి వారని, అనవసరంగా ఎందుకు ఇంకు చల్లుతారని ప్రశ్నించారు. బట్ట కాల్చి ఉత్తమ్ మీద వేయడం కరెక్ట్ కాదని మహేశ్వర రెడ్డికి సూచించారు. ఉత్తమ్‌ను ఇబ్బంది పెట్టడంలో మహేశ్వర రెడ్డికి ఒనగూరే ప్రయోజనం ఏంటో అర్థం కావడం లేదన్నారు. బీజేఎల్పీ నేత అయినప్పటికీ మహేశ్వర రెడ్డికి తగిన గుర్తింపు లభించలేదని జగ్గారెడ్డి విమర్శించారు. గుర్తింపు కోసమే ఉత్తమ్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన చేసే ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఉంటే మీడియా ముందు పెట్టాలని సవాల్ విసిరారు. లేదంటే సైలెంట్‌గా ఉండాలని కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని స్పష్టం చేశారు.

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవుని కళ్యాణం



**మహేశ్వరం, మే 23 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేద పండితులు శ్రీ రేవల్లి రాజు శర్మ గారి వేదమంత్రోచ్చారణలతో కళ్యాణ కార్యక్రమం కమనీయంగా, కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ధర్మకర్త లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేశారు. కళ్యాణ ఘట్టం అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి మరియు పాలకమండలి సభ్యులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి, మాదారం సర్పంచ్ సులోచన సాయిలు, వెంకట్ రెడ్డి, ముచ్చర్ల మాజీ వార్డు సభ్యులు ఊటు మహేందర్, మూడ అశోక్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో నరెడ్ల వినోద్ రెడ్డి ...?

### కష్టపడి పని చేసిన నాయకులకు న్యాయం జరిగేనా..?



**జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్)** హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బరిలో గత 20 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరెడ్ల వినోద్ రెడ్డి పేరు ప్రచారంలో వినిపిస్తుంది.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా, ప్రతినిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్దే లక్ష్యంగా నరెడ్ల వినోద్ రెడ్డి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన గుర్తింపు స్థానికంగా ఉంది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని నమ్ముకుని ఇన్నేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు పని చేసిన వినోద్ రెడ్డి కి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని స్థానికులు, మండల నాయకులు కోరుతున్నారు. అధికారంలో లేకున్నా పార్టీని నమ్ముకుని కష్టపడి ఎన్నో కేసులను ఎదురుకొని పార్టీకోసం పనిచేసిన నేతగా మంచి పేరు తెచ్చుకున్న వినోద్ రెడ్డి కి అటు అధిష్టానం వద్ద ఇటు స్థానిక నాయకుల వద్ద ప్రజల వద్ద మంచి పేరు ఉండడంతో ఈ పదవి దక్కుతుం దని ఊహగానాలు వినిపిస్తున్నాయి. కష్టపడి పని చేసే మనస్తత్వం,అందరిని కలుపుకుపోయే గుణం ఉన్న వినోద్ రెడ్డి కి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే నిజమైతే కష్టపడి పని చేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందని,ఇదే ఉత్సాహంతో మరి కొంత మంది నాయకులు పార్టీ అభివృద్ధి కొరకు పని చేస్తారని కొంతమంది కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. ఈసారి హుజూరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ అవకాశం దక్కేల సహకరిస్తామని తోటి నేతలు కార్యకర్తలు ప్రజలు సహకరిస్తామని వాపోతున్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి

**చింతపల్లి , మే 23(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో గురువారం జరిగిన నసర్లపల్లి గ్రామానికి చెందిన యం.పి.టి.సి చెట్టిపల్లి కిష్టమ్మ ,రాములు, ల కుమారుడు డాక్టర్ మల్లిఖార్జున్ వనజ ల కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జిని కిషన్ రావు,కొండల్ రావు,చెట్టిపల్లి రవి,ఆరెకంటి రాధాకృష్ణ, సైదులు,పూల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డి ముమ్మాటికీ రాజకీయ హత్యే

వనపర్తి :సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని.. బిఆర్ఎస్ నేత, నాగర్‌కర్నూలు ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మెచ్చరించారు. దాడులకు బెదిరేది లేదని.. మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వనపర్తి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి గురువారం హత్యకు గురయ్యారు. హత్యాకాండపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం, మంత్రి అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతున్నాయని.. ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనని.. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాన్ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. మంత్రి అండదండలతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడంతోనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించడంతో పాటు బదిలీ చేయాలన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని.. కొల్లాపూర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# కీచక కిషన్ సస్పెన్షన్

బాధిత మహిళకు సంబంధించిన వీడియోలు కూడా బయటకు వచ్చాయి. దాంతో బాధితురాలు మీడియా ముందుకు వచ్చి జరిగిన మొత్తం చెప్పింది. మహిళను వేధించిన ఫీల్డ్ ఆఫీసర్‌పై గ్రేటర్ అధికారులు చర్యలు తీసుకున్నారు. కిషన్‌ను సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించారు. అలాగే గాజులరామారం ఘటనపై మేయర్ గద్వాల విజయలక్ష్మి స్పందించారు. మహిళ ఉద్యోగిని వేధించడాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు ఆదేశాలు జారీచేశారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండనున్నాయి. ఇప్పటికే కిషన్‌ను విధుల నుంచి తొలగించారు. కుత్బుల్లాపూర్ పరిధిలో గల గాజులరామరం 25 సర్కిల్ పరిధిలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కిషన్ పనిచేస్తున్నాడు. అక్కడ పనిచేసే ఓ పారిశుద్ధ్య కార్మికురాలిపై కన్నేశాడు. తాను చెప్పినట్టు వినాలని, లేదంటే వేధింపులు తప్పవని బెదిరించాడు. ఓ గదిలోకి తీసుకెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. ఆ తతంగాన్ని ఫోన్‌లో రికార్డ్ చేసేవాడు. ఆ వీడియోలు బయటకు రావడంతో కిషన్ ఆగడాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వీడియోలు చూసి ఇతర కార్మికులు ప్రశ్నించారు. ఎవరికి చెప్పొద్దని డబ్బు ఆశ చూపాడు. 14 మందికి తలా రూ.10 వేల చొప్పున ముట్ట జెప్పాడు. అయినప్పటికీ ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. అతనిపై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇప్పటికే విధుల నుంచి తప్పించారు. పూర్తి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి, మే 23 (నినాదం న్యూస్)** మండలంలోని నసర్లపల్లిగ్రామానికి చెందిన ఎంపీటీసీ చెట్టుపల్లి కిష్టమ్మ, రాములు ల కుమారుడు డాక్టర్ చెట్టిపల్లి మల్లికార్జున్, వనజ దంపతుల కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలనుమండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళీ గార్డెన్స్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు అంగురేకుల నాగభూషణం,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యాచారం యాదయ్య గౌడ్,పిఎసిఎస్ చైర్మన్లు లింగంపల్లి వెంకటయ్య, జాల నరసింహారెడ్డి, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, కాయితి జితేందర్ రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, దాసరి శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ కొర్ర రామ్ సింగ్ నాయక్, సరస్వతీ శతృఘ్న రాజు, ఎస్ కే సలీం పాషా, తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, మే 23 (నినాదం న్యూస్)** : తిరుమల తిరుపతి శ్రీవారి ఆలయం స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సిబ్బంది నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి ఆయనకు కు శాలువతో ఘనంగా సత్కరించారు. స్వామివారిని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ కుటుంబ సభ్యులతో సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. దేశమంతా వర్షాలు కురవాలని పంటలు సుభిక్షంగా పండాలని స్వామివారిని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివార్లను కొత్త బట్టలు ధరించి ప్రత్యేక పూజలు నైవేద్యం స్వామివారికి సమర్పించాలని, ఆనందం చూడాలని పండుగ వాతావరణం స్వామివారిని తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి స్వామివారి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, భక్తులు స్థానిక కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నిచిన్న పొరపాట్లను పెద్దవిగా చూడరాదు



క్లీనింగ్ మిషన్లు పెట్టాము. క్లీనింగ్ ఉన్న ధాన్యంలో ఒక్క కిలో కూడా కటింగ్ లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం క్లీన్‌గా ఉండాలని ఆదేశాలు ఉన్నాయి. ధాన్యంలో మట్టి, చిన్న రాళ్ళు, డస్ట్ ఉంటే సమస్య వస్తుంది. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వలేదు. కొంతమంది మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. అందుకే వాళ్లకు ధాన్యం ఇవ్వలేదు. నీతినిజాయితీగా పని చేస్తున్నాం. మిల్లర్ల వద్ద డబ్బులు అధికారులు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేయడం సరికాదు. ఆధారాలుంటే నిరూపించాలన్నారు. మాపై అసత్య ఆరోపణలు చేయడం వల్ల మాకే కాదు రైతులకు కూడా ఇబ్బంది అవుతుంది. ఆధారాలు లేని అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చౌహాన్ హెచ్చరించారు.

# కిషన్ కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గడ్డం నవీన్



**మల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండలం కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన గడ్డం నవీన్ రెడ్డి ని జిల్లా కిషన్ కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ జిల్లా కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలో నియామక పత్రాన్ని గడ్డం నవీన్ కు జిల్లా కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం నవీన్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగ్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుంద్ర శ్రీనివాసరెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు మిట్టపల్లి జీవన్ రెడ్డి, పుంద్ర లక్ష్మారెడ్డి, నల్ల బాపురెడ్డి, గాజుల రాజారెడ్డి, ఏలేటి లింగారెడ్డి, రామ లక్ష్మణ్, కొంపల్లి రాకేష్, గడ్డం అశోక్ రెడ్డి, ఉప్పులూటి సురేష్, ఎర్ర భూమయ్య, మరి పెల్లి మల్లయ్య, మహమ్మద్ రఫీ, సుంకేట్ నారాయణ రెడ్డి, పల్లి రాజం, కోటగిరి ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.